క్లుప్తంగా

నిబంధనలు ఉల్లంఘించే ఆస్పత్రులపై చర్యలు


ప్రైవేట్ ఆస్పత్రిలో తనిఖీ చేస్తున్న జైపాల్‌రెడ్డి

ధర్మపురి: నిబంధనలకు విరుద్ధంగా కొనసాగే ఆస్పత్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మాతాశిశు సంరక్షణాధికారి డా.జైపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలో ఏరియా ఆస్పత్రితో పాటు ప్రైవేట్ ఆసుపత్రులను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో నెలలో కనీసం 50 ప్రసవాలు జరగాలన్నారు. ఆస్పత్రిలోని పలు రిజిష్టర్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఆర్‌ఎంవో డా.రవి,వైద్యులు సౌమ్య,స్వాతి,హెల్త్‌సూపర్‌వైజర్లు,ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి


ఆలయాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ రఘుచందర్

గొల్లపల్లి: మల్లన్నపేట మల్లికార్జునస్వామి జాతరకు వచ్చే భక్తులకు అన్ని అసౌకర్యాలు కల్పించాలని జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ అన్నారు. శుక్రవారం మల్లన్న ఆలయాన్ని సందర్శించి తగు జాగ్రత్తలు సూచించారు. ఆయన వెంట సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్సైలు సతీశ్, శ్రీధర్‌రెడ్డి, గొల్లపల్లి ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్, ఈవో విక్రమ్, ఆలయ కమిటీ ట్రస్టీ శాంతయ్య ఉన్నారు.

గోదాముల నిర్మాణానికి స్థలం, నిధులు కేటాయించాలి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న మార్కెట్ కమిటీ సభ్యులు


మల్యాల:మండలంలోని మార్కెట్ యార్డు ఆధ్వర్యంలో గోదాముల నిర్మాణం చేపట్టేందుకు స్థలం కేటాయించడంతో పాటు, నిధులు మంజూరు చేయాలని మార్కెట్ కమిటి చైర్మన్, వైస్‌చైర్మన్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మల్యాల మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్‌గౌడ్, వైస్‌చైర్మన్ గడ్డం జీవన్‌రెడ్డి, పాక్స్ చైర్మన్ రాజనర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి


ఎంపీడీవోకు వినతిపత్రం అందిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

గొల్లపల్లి: మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనం, పెండింగ్‌లో బిల్లులు వెంటనే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన కార్మికులు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేలు ఇవ్వాలని, అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సీపెల్లి పద్మ, మహేశ్వరి, రజిత, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

హెల్త్ సబ్‌సెంటర్లకు స్థలం కేటాయింపు


మాట్లాడుతున్న తహసీల్దార్

ఇబ్రహీంపట్నం: మండలంలోని ఎర్దండి, ఇబ్రహీంపట్నం గ్రామాలలో హెల్త్ సబ్ సెంటర్ల భవన నిర్మాణాలకు స్థలాలు కేటాయించినట్లు తహసీల్దార్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ఎర్దండిలో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడారు. హెల్త్ సబ్‌సెంటర్ భవనాలకు ఈజీఎస్ నిధులు రూ. 20 లక్షల చొప్పున మంజూరైనట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కారోబార్ రతన్, వీడీసీ అధ్యక్షుడు గంగారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్బన్ ఫారెస్ట్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, చైర్‌పర్సన్ అడువాల జ్యోతి

జగిత్యాలరూరల్: అర్బన్ ఫారెస్ట్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా అటవీశాఖ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల అర్బన్ ఫారెస్ట్ అంబారిపేటలో నగర్-1 రూ.2 కోట్లతో చేపడుతున్న అర్బన్ ఫారెస్ట్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. పనులు కాగా మిగిలిన నిధులతో ప్రజలకు అవసరమైన టాయిలెట్స్, డస్ట్‌బిన్స్, ప్లాస్టిక్ రహితంగా సూచించే బోర్డులు, పాదచారులకు అవసరమైన ట్రాక్, టవర్ పెయింటింగ్ చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి రవిప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, ఎఫ్‌ఆర్వో పద్మారావు, డీఆర్వో శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎం సహకారంతో జగిత్యాల అభివృద్ధి

జగిత్యాల: సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో జగిత్యాల అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నట్లు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పలు వార్డుల్లో అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం మత్స్యశాఖ ఆధ్వర్యంలో మత్స్యకారులకు ఉచిత చేపపిల్లల పంపిణీ చేశారు. ఐఎంఏ హాల్‌లో జరిగిన రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదానం చేసిన వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, కమిషనర్ చిరంజీవి, నాయకులు గిరి నాగభూషణం, పవన్, భారతి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఇటీవల నియామకమైన జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కందుకూరి రవిబాబు, అసోసియేట్ అధ్యక్షుడు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

2 లక్షల రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి ఉంది

సారంగాపూర్: రైతులకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం కల్యాణలక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. రుణమాఫీ కాని వారికి ప్రభుత్వం త్వరలో రుణమాఫీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జమీర్, ఎంపీడీవో గంగాధర్, ఆర్‌ఐ బాస్కర్‌రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

రాయికల్: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం మండలస్థాయి గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించగా ఆంగ్లమాధ్యమంలో ఎల్ల శశాంత్, బొడ్డుపల్లి రక్షిత, మేఘన, మణికుమార్, తెలుగు మీడియంలో నందిని, నిరంజన్, వినోద, వర్షవర్ధన్‌లు ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు ఫోరం మండల అధ్యక్షుడు మహేశ్ తెలిపారు. ఈ సందర్భంగా వీరిని ఎంఈవో రాఘవులు అభినందించారు.

మెట్‌పల్లిరూరల్: మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో బీసీ గురుకుల పాఠశాల బీర్‌పూర్(మెట్‌పల్లి)కి చెందిన విద్యార్థి సీహెచ్.నీలోష్ ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి టెస్ట్‌కు ఎంపికైనట్లు మ్యాథ్స్ టీచర్ అనిల్ తెలిపారు. నీలోష్‌ను ప్రిన్సిపాల్ సంతోషిణి, టీచర్లు అభినందించారు.

సారంగాపూర్: కేజీబీవీ విద్యార్థినులు శుక్రవారం జరిగిన మండల స్థాయి గణితం, సోషల్ (వ్యాసరచన) పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరచి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినులను ఎంఈవో కిషోర్, కస్తూర్బా ప్రిన్సిపాల్ ఎస్. వీణ అభినందించారు.

పెగడపల్లి: తెలంగాణ గణిత ఫోరం మండల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం మండల స్థాయి గణితశాస్త్ర ప్రతిభ పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. విజేతలకు ఎంఈవో సులోచన బహుమతులను అందజేశారు.

బుగ్గారం: విద్యార్థులు గణితంపై పట్టుసాధించడం ద్వారా మంచి భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చునని ఎంఈవో వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆయన అభినందించారు.కార్యక్రమంలో హెచ్‌ఎంలు శ్రీనివాస్,సతీష్‌కుమార్,సీఆర్‌పీ పురుషోత్తం పాల్గొన్నారు.

వెల్గటూర్ : తెలంగాణ గణిత ఫోరం వెల్గటూర్ మండల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి గణితం ట్యాలెంట్ టెస్ట్ నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవో ప్రభాకర్ హెచ్‌ఎం చిప్ప నందయ్య, మండల గణిత ఫోరం అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెట్‌పల్లిరూరల్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష నిర్వహించారు. 11 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి,జిల్లా స్థాయిలో నిర్వహించే పరీక్షకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో ఎంఈవో చంద్రశేఖర్,ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం టీఎంఎఫ్ తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో 10 వ తరగతి విద్యార్థులకు మండలస్థాయి గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో బండారి మధు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మేకల రాజన్న, టీఎంఎఫ్ మండల అధ్యక్షుడు కొటగిరి వెంకటరత్నం, సభ్యులు పాల్గొన్నారు.

రూ.12.50 కోట్ల అభివృద్ధి పనులు


భూమిపూజ చేస్తున్న నర్సింగరావు, నాయకులు

మల్లాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 11 నెలల్లోనే మండలంలో రూ.12.50 కోట్ల నిధులను మంజూరు చేయించి అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. సాతారంలో గల్ఫ్‌లో చనిపోయిన కార్మికుడి కుటుంబానికి రూ.5లక్షల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలకు, రైతులకు ఇచ్చిన హామీలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. కార్యక్రమాల్లో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడపుల పుష్పలత, వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

కోరుట్ల: పుస్తక పఠనంతో విజ్ఞానం పెరుగుతుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి కృష్ణారావు అన్నారు. పాత మున్సిపల్ వద్ద సంచార పుస్తకాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు, అలీ, కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం,గంగాధర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

మల్లాపూర్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల విద్యాధికారి దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొత్త దాంరాజుపల్లి, వాల్గొండ ప్రభుత్వ పాఠశాలలను శుక్రవారం సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కథలాపూర్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో లోకిని శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కథలాపూర్ మండల విద్యావనరుల కేంద్రంలో మధ్యాహ్నభోజన నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. సీఆర్‌పీలు చంద్రశేఖర్, విజయ్, గణేశ్, రాజేందర్, కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన విద్యార్థులు

కథలాపూర్: మండలకేంద్రంలోని మాస్టో హైస్కూల్ విద్యార్థులు శుక్రవారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఎనిమిదో తరగతి సాంఘిక శాస్త్రం సబ్జెక్ట్‌లో పోలీస్ స్టేషన్, అధికారుల విధులు అనే అంశం ఉందన్నారు. ఎస్సై నవీన్‌కుమార్ విద్యార్థులకు పోలీస్‌స్టేషన్ గురించి వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రంజిత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతు పండుగ విజయవంతం చేయాలి

ఇబ్రహీంపట్నం: మండలకేంద్రంలోని రైతు వేదికలో శనివారం రైతు పండుగ కార్యక్రమాన్ని రైతులు విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సీఎం రైతు పండుగ వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యేక్ష ప్రసారం ఉంటుదని రైతులు మధ్యాహ్నం 2 గంటలకు రైతు వేదికకు రావాలని కోరారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

రాయికల్: మండలంలోని ఇటిక్యాల మోడల్‌స్కూల్‌లో శుక్రవారం జిల్లా అంధత్వ నివారణ సమితి ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 600 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి 25 మంది విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు తిరుపతి, ఆర్‌బీఎస్‌కే డాక్టర్ రేవతి, ఏఎన్‌ఎం జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గొల్లపల్లి: మండలంలోని భీంరాజ్‌పల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి ఆస్పత్రి లయన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ లయన్ చిదిర సురేశ్ సహకారంతో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో 70 మందిని పరీక్షించి, 30 మందిని కంటి ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి ఆస్పత్రికి తరలించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ముస్కు కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బొమ్మెన కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

బ్యాంకుల్లో పోలీసుల తనిఖీ

గొల్లపల్లి: మండల కేంద్రంలోని బ్యాంకులను శుక్రవారం ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి గొల్లపల్లి ఎస్సై సతీశ్ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. బ్యాంక్ ఖాతాదారులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. బ్యాంక్‌లో సీసీకెమెరా ఏర్పాటు చేసుకోవాలని, రాత్రి సమయంలో సెక్యూరిటీ గార్డును ఏర్పాటు చేసుకోవాలన్నారు.

స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్

జగిత్యాల: ఓపెన్‌స్కూల్ సొసైటీ ద్వారా ఎస్సెస్సీ, ఇంటర్ చదివే విద్యార్థులు 2024–25 విద్యా సంవత్సరానికి గాను డిసెంబర్ 2 నుంచి 11 వరకు స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ జరుగుతుందని ఓపెన్ స్కూల్ కో–ఆర్డినేటర్ శ్యామ్ తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు అపరాద రుసుముతో మీసేవ లో చెల్లించాలన్నారు. మిగతా వివరాలకు 98492 66786 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్సీకి ఆహ్వానం

జగిత్యాలటౌన్: క్రిస్మస్ వేడుకలకు హాజరు కావాలని జగిత్యాల క్రైస్తవ పాస్టర్లు శుక్రవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో సీఎస్‌ఐ వెల్సీ చర్చి పాస్టర్ జీవరత్నం, సీఎస్ చర్చి కమిటీ కన్వీనర్ సుగంద్‌రావు, జాన్సన్ ఉన్నారు.

విప్‌ను కలిసిన నాయకులు

మేడిపల్లి: భీమారం మండల కేంద్రానికి మండల పరిషత్ కార్యాలయం ఏర్పాటు చేస్తు గెజిట్ విడుదల చేయడాన్ని హర్షిస్తూ శుక్రవారం మండలానికి చెందిన పలువురు నాయకులు వేములవాడ ఎమ్మెల్యే, విప్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

విప్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

భీమారం మండలంలో మాదిగ సంఘం భవనానికి నిదులు మంజూరు చేయాలని మండల మాదిగ సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పుల్లూరి దేవయ్య, ఒడ్యాడ్ గంగాధర్, బొమ్మెన ప్రశాంత్, చెక్కపల్లి శంఖర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కండ్లపల్లి విద్యార్థిని

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి మోడల్‌స్కూల్‌కు చెందిన విద్యార్థిని ఇందుప్రియ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పీడీ వినీత్, అజీమ్ తెలిపారు. కాగా, రాష్ట్రస్థాయికి ఎంపికైన ఇందుప్రియను శుక్రవారం ప్రిన్సిపాల్ సరిత దేవి, వైస్ ప్రిన్సిపాల్ నగేశ్ అభినందించారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

వెల్గటూర్ : విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం వెల్గటూర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్వయంపాలన దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. చిన్నారులు విద్యాబోధన చేయడం వారిలో ఉన్న సృజనాత్మకత బహిర్గతమవుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అనిల్ కుమార్, ఉపాధ్యాయులు ఐఈఆర్పీ శ్రీలత, సీఆర్పీ వెంకటేశ్ పాల్గొన్నారు.

అహల్య బాయి హోల్కర్ నేటి తరానికి స్ఫూర్తి

జగిత్యాలటౌన్: అహల్యభాయి హోల్కర్ గొప్ప పరిపాలనాధ్యక్షురాలని, నేటి తరానికి ఆమె స్ఫూర్తి ప్రదాత అని సామాజిక సమరత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు. అహల్యభాయి హోల్కర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సామాజిక సమరత వేదిక ఆధ్వర్యంలో ఆమె జీవిత చరిత్ర పుస్తకాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి రామారావు, భూమారెడ్డి, సూర్యనారాయణ, పురుషోత్తం, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులు విత్తన శుద్ధిని అలవాటు చేసుకోవాలి

మేడిపల్లి: రైతులు విత్తన శుద్ధి తర్వాతే వాడుకోవాలని మండల వ్యవసాయధికారి షాహిద్ అలీ అన్నారు. మండలంలోని కొండాపూర్‌లో శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తప్పనిసరిగా ప్రతి లీటర్ నీటిలో ఒక గ్రాము బావిష్టన్, కార్బండిజం లేదా మ్యాంగోసబ్ వరి విత్తనాల్లో కలిపి చల్లాలని, లేదా మండ గట్టిన మొలకలపై స్ప్రే చేయాలని అలా చేస్తే ఎలాంటి శిలీంద్రాలు పైరుపై దరిచేరవన్నారు. కార్యక్రమంలో వ్యవసాయధికారులు, రైతులు పాల్గొన్నారు.

బహ్రెయిన్‌లో దీక్షాదివస్ వేడుకలు


దీక్షాదివస్‌లో ఎన్‌ఆర్‌ఐ సెల్ నాయకులు

రాయికల్: బహ్రెయిన్‌లో ఎన్‌ఆర్‌ఐ బీఆర్‌ఎస్‌సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం కేసీఆర్ దీక్షాదివస్ ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ బీఆర్‌ఎస్‌సెల్ అధ్యక్షుడు రాదారపు సతీశ్ ఉపాధ్యక్షుడు బొలిశెట్టి వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్, సుమన్, కార్యదర్శులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి విరాళం

కథలాపూర్: మండలంలోని చింతకుంట అంగన్‌వాడీ కేంద్రం–2కు రాంపెల్లి శ్రీహరి– అరుణ దంపతులు శుక్రవారం రూ. 10 వేలు విరాళం అందించారు. చిన్నారులకు ఆట వస్తువులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని దాతలు కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అమృత, మహిళలు పాల్గొన్నారు.



రాయికల్: రాయికల్- రామాజీపేట గ్రామాల మధ్య రూ.1.40 కోట్ల నిధులతో వంతెన నిర్మాణం చేపట్టారు. కానీ వంతెనకు ఇరువైపులా బీటీరోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
వెంకటరమణ, ఆర్‌అండ్‌బీ డీఈ, సెల్ నం.: 9440818426

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

విద్యార్థులకు అవగాహన


అవగాహన కల్పిస్తున్న లావణ్య

మేడిపల్లి: విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జగిత్యాల సఖీ కేంద్రం అడ్మినిస్ట్రేటర్ లావణ్య అన్నారు. మండలంలోని కల్వకోట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సఖీ నిర్వాహకులు స్వప్న, భాగ్య, షీటీం కానిస్టేబుళ్లు సౌజన్య, రాజపూజిత, హెచ్‌ఎం అందే రాజేంద్రప్రసాద్, కటుకం సురేందర్, న్యాయవాది కటకం రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోరుట్ల: పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో తేజా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న సఖీ సెంటర్ నిర్వాహకులు విద్యార్థులకు శనివారం చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ కల్యాకరి లావణ్య, సాధికారత జెండర్ స్పెషలిస్ట్ బిజ స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల మాయమాటలు నమ్మి మోసపోవద్దు

ఇబ్రహీంపట్నం: సైబర్ నేరగాళ్ల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోతే 1930 నంబర్‌కి ఫిర్యాదు చేయాలని ఎస్సై అనిల్ తెలిపారు. గురువారం రాత్రి ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మేడిపల్లిలో సామాజిక అంశాలపై కళా బృందం సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా ఎవరైన వ్యక్తులు కనబడితే తీసుకొవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసులకు తెలుపాలని అన్నారు. సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఎమైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్‌స్టేషన్ లేదా 100 నంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు , గ్రామస్థులు పాల్గొన్నారు.

'గల్ఫ్ బాధితులకు క్షమాపణలు చెప్పాలి'

కోరుట్ల: గల్ఫ్ బాదిత కుటుంబాలకు కల్వకుంట్ల కుటుంబం క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని జువ్వాడి భవన్‌లో శుక్రవారం మాట్లాడారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడితే గల్ఫ్ వెళ్లే అవసరం లేదని, ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఉద్యమ సమయంలో చెప్పిన కేసీఆర్ 10 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించి గల్ఫ్ బాధితులను మోసం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫేస్టోలో ప్రకటించిన విదంగా గల్ఫ్ బాదితులకు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు తిరుమల గంగాదర్, కొంతం రాజం, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

గల్ఫ్ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం

మల్లాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుందని పీసీసీ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు అన్నారు. మండలంలోని మొగిలిపేటలో దుబాయిలో ఆత్మహత్య చేసుకున్న దండ్ల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించారు. శ్రీనివాస్ కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని, త్వరగా గల్ఫ్ భరోసా నిధులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ ఎండీ.మహబుబ్‌ఖాన్, నాయకులు పాల్గొన్నారు..

హాస్టల్‌లో తనిఖీ

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్‌లో గల హాస్టల్‌ను ఫుడ్‌సేఫ్టీ అధికారి అనూష తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులను సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట సిబ్బంది ఉన్నారు.

ఘనంగా గోదావరి హారతి


గోదావరికి హారతి ఇస్తున్న స్వామిజీ, భక్తులు

సారంగాపూర్: బీర్‌పూర్ నుంచి కమ్మునూర్ గోదావరి వరకు 16 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించి శుక్రవారం రాత్రి గోదావరి తల్లికి హారతి ఇచ్చారు. బీర్‌పూర్ శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో అఖండ దీపం వెలిగించి, బీర్‌పూర్ శ్రీహనుమాన్ ఆలయం నుంచి పాదయాత్రగా బయలుదేరి కమ్మునూర్ వద్ద గోదావరి మాతకు చీర సారె,సౌభాగ్య ద్రవ్యాలు సమర్పించి, భక్తుల జయజయధ్వానాల గోదావరికి హారతి ఇచ్చారు. కార్యక్రమంలో హిందూ చైతన్య అఖండ దీప మహా పాదయాత్ర సామాజిక సమరసత తెలంగాణ కన్వీనర్ అప్పాల ప్రసాద్‌జీ, శ్రీ విశోక తీర్థస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహా లింగార్చన


ధర్మపురిలో మహా లింగార్చన

ధర్మపురి: ధర్మపురి శ్రీలక్ష్మినృసింహస్వామి అనుబంధ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలోని కల్యాణ వేదిక వద్ద శుక్రవారం సాయంత్రం మహా లింగార్చన ఘనంగా నిర్వహించారు.

ధర్మపురిలో విశ్వ బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణ వేడుకలు శుక్రవారం వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో స్వామివార్ల కల్యాణ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, విశ్వబ్రాహ్మణులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు హాజరయ్యారు.